DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 05-05-2026

## భద్రాచలం ITC యూనిట్ వేతన ఒప్పందాల అమలుకు మద్దతుగా..



- భద్రాచలం యూనిట్‌లో 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించాలి
- రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

5

# తమిళనాడులో విజ(య్)య ప్రభంజనం






### రీల్ హీరో కాదు ప్రజల్లో రియల్ హీరో

- మరోసారి సినీ హీరోకే పట్టం
- మొదట ఎంజీఆర్ తరువాత జయలలిత ఇప్పుడు జోసెఫ్ విజయ్
- సంబరాల్లో విజయ్ ఫ్యాన్స్ తెలుగు రాష్ట్రాల్లో సైతం విజయ్

తమిళనాడు రాజకీయాల్లో మరోసారి సినీ గ్లామర్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్), తమిళనాడులో ఎం జి రామచంద్రన్ (ఎంజీఆర్) సృష్టించిన రాజకీయ సంచలనాలను గుర్తు చేస్తూ, ఇప్పుడు జోసెఫ్ విజయ్ చరిత్రను తిరగరాశారు

ఏటూరునాగారం క్రైమ్,మే 4,(డిడి9 వార్త)

2

## శ్రామిక శక్తి అవార్డు గ్రహీతలకు మంత్రి సీతక్క ఘన సన్మానం



- గాంధీభవన్‌లో అవార్డులు అందుకున్న రామచంద్రయ్య , వేణును శాలువాతో సత్కరించి అభినందనలు

3

## డాక్టర్ తోకల రమేష్ కు 'ఆనందో్బ్రహ్మ' పురస్కారం



- రవీంద్రభారతిలో ఘనంగా ప్రపంచ నవ్వుల దినోత్సవం
- అవార్డును ప్రదానం చేసిన సినీ నటుడు బాబు మోహన్
- ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

6

# తమిళ నాడు లో విజ(యు)య ప్రభంజనం



## రీల్ హీరో కాదు ప్రజల్లో రియల్ హీరో



- మరో సారి సినీ హీరోకే పట్టం
- మొదట ఎంజీఆర్ తరువాత జయలలిత ఇప్పుడు జోసెఫ్ విజయ్
- సంబరాల్లో విజయ్ ఫ్యాన్స్ తెలుగు రాష్ట్రాల్లో సైతం విజయ్

3

**తమిళనాడు రాజకీయాల్లో మరోసారి సినీ గ్లామర్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్), తమిళనాడులో ఎం జి రామచంద్రన్ (ఎంజీఆర్) సృష్టించిన రాజకీయ సంచలనాలను గుర్తు చేస్తూ, ఇప్పుడు జోసెఫ్ విజయ్ చరిత్రను తిరగరాశారు**

ఏటూరునాగారం క్రైమ్,మే 4,(డిడి9 వార్త)

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సినీ హీరో విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ అప్రతిహత విజయాన్ని సాధించింది. యువత, మహిళలు పెద్ద ఎత్తున విజయ్ కు మద్దతు పలికే ఓట్లు వేసి తెలపడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. అభివృద్ధి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఓటర్లు మార్పు కోసం ఓటు వేసినట్లు అర్థమవుతుంది కొత్త పార్టీతోనే భారీ మెజారిటీ సాధించడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇదే తరహాలో ఎన్టీఆర్ మూడు నెలల్లో అధికారంలోకి రావడం, ఎంజీఆర్ తమిళనాడులో బలమైన నాయకుడిగా ఎదగడం వంటి ఉదాహరణలు ఇప్పుడు మళ్లీ చర్చకు వస్తున్నాయి. సినీ గ్లామర్ రాజకీయాలకు కలిసొస్తుందని మరోసారి నిరూపితమైందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక తమిళనాడు రాజకీయాల్లో మరో ఆసక్తికర అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రముఖ నటి త్రిష కృష్ణన్ రాజకీయ రంగప్రవేశం చేసే అవకాశాలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ గెలిచిన రెండు నియోజకవర్గాల్లో ఒకటి నుంచి ఆమెను పోటీ చేయించే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్రిష పుట్టినరోజు నాడు ఎన్నికల ఫలితాలు రావడం కూడా ప్రత్యేకతగా మారింది. ఆ సందర్భంలోనే విజయ్ ఆమెకు రాజకీయ ఎంట్రీపై గుడ్ న్యూస్ ఇవ్వనున్నారని ప్రచారం సాగుతోంది. ఇది నిజమైతే, మరో ఆరు నెలల్లో త్రిష అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే, తమిళనాడు రాజకీయాల్లో సినీ ప్రభావం మరింత బలపడుతూ, దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తోంది. ప్రజలు మార్పు కోరుకుంటే, కొత్త నాయకత్వాన్ని ఎంచుకునేందుకు వెనుకాడరని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి.



సినిమాలు వదిలి రాజకీయల్లోకి హీరోయి న్ త్రిష





# ఖని చౌరస్తాలో బి జె పి, శ్రేణుల సంబురాలు

**డిడి9వార్త / రామగుండం మే 5:**

ఈ రోజు 5 రాష్టాల ఎన్నికల ఫలితాలలో 3రాష్ట్రాలలో బీజేపీ నేత్రుత్వం లో అధికారం రాబోతుండడంతో బాణాసంచా మరియు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు..ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల్మూరి వనిత మాట్లాడుతూ నేడు దేశంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ దిశగా బీజేపీ అడుగులు వేస్తుందని బెంగాల్ రాష్టంలో సాధించిన విజయం రాబోయే ఎన్నికలలో తెలంగాణలో

అధికారంలోకి వస్తుందని,ఈ విజయం స్పూర్తిగా ప్రతి కార్యకర్త అధికారమే ద్యేయంగా పనిచేయాలని

పిలుపునిచ్చారు.బీజేపీ జిల్లా



ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ మాట్లాడుతూ 3 రాష్ట్రాలలో విజయం ప్రతి కార్యకర్తకు స్పూర్తి అని బెంగాల్ రాష్టం స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియశిలకంగా వ్యవహరించిన ఎంతో మంది నాయకుల పుట్టిన గడ్డ, వందేమాతర ఉద్యమం ప్రారంభమైన నెల అని. ఈ దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు విధానాలు ఉండవద్దని నినదించిన బీజేపీ సిద్ధాంతకర్త

డాక్టర్ .శ్యామ ప్రసాద్ ముఖర్జీ పుట్టిన గడ్డపై బీజేపీ అధికారం రావడం వారికి ఘనమైన నివాళిగా పేర్కొన్నారు. ఈ విజయం కార్యకర్తలకు ఉత్తేజాన్ని ఇచ్చిన విజయమని అన్నారు.బీజేపీ ఎస్ సి,మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ మాట్లాడుతూ 3రాష్ట్రాలలో బీజేపీ విజయం సాధించబోతుండడం తెలంగాణలో రానున్న బీజేపీ విజయానికి నాంది అని

ఈశాన్య రాష్ట్రం అస్సాం తో పాటు బెంగాల్ రాష్టంలో విజయం దేశ వ్యతిరేకులపై బీజేపీ విజయమని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటక్ నుండి కటక్ వరకు దేశాన్ని పాలిస్తూ రేపు తెలంగాణ లో కూడా అధికారం బీజేపీ దేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ, సుల్వ లక్ష్మి నర్సయ్య, జక్కుల నరహరి, కొండపర్తి సంజీవ్, మండల అధ్యక్షులు ఐత పవన్, మచ్చ విశ్వాస్,మడికొండ శ్రీనివాస్,సిరిశెట్టి మల్లేష్,రాజేష్ శర్మ,కన్నూరి భాస్కర్,బూడిద రమేష్,ఆడెపు కార్తీక్,రాం అశోక్,భూషి పాక సంతోష్,ఆంకార్ భరత్,పంగ రవితేజ,సాయి ప్రదీప్,కన్నూరి రాజనీకర్, బుంగ మహేష్,శంకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సన్మానం

**మహాదేవపూర్ మే 4**
**( డిడి 9 వార్త )**

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సోమవారం నాడు ఘనంగా సన్మానించారు.మహదేవ్పూర్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహదేవ్పూర్ బాలికల పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం వల్లనే మంచి ఫలితాలు సాధించడం జరిగిందని అన్నారు. మహదేవ్పూర్ సర్పంచి హసీనా బాను మాట్లాడుతూ మంచి మార్కులు పొందిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం కనీసం ముగ్గురు నలుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటి బాసరలో సీటు లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, మడక మధు, హోలీ పాష, వీరేశం, లీలారాణి, ప్రసూన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మహాదేవపూర్ బాలికల పాఠశాల విద్యార్థులు

గరిగె రితిక 561, ఆరెందల అపూర్వ 559,

మోటెం అక్షిత్ 554,

సాగర్ల సాయి ప్రదీప్తిక 553 , రిమిష 552,

మట్టి పావని 551, జకుల హర్షిని 550 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి 8 స్థానాల్లో నిలువగా, 34 మంది విద్యార్థులు 500 కు పైగా, 31 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించారు.






# భక్తి శ్రద్ధలతో వెల్లువెత్తిన హిందూ ధర్మ సమ్మేళనంఅధ్యక్షులు తూండ్ల శ్రీనివాస్

**డిడి9వార్త / పెద్దపల్లి మే 5:**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలో హిందూ ధర్మ రాష్ట్రీయ స్వయం సెవెక్ సంగ్ శతబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక జెన్కో డి టైప్ గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం హిందూ ధర్మ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలోఅధ్యక్షులు తూండ్ల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభ అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిసింది.హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు తూండ్ల శ్రీనివాస్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఈ సమ్మేళనానికి వేలాదిగా హిందూ బంధువులు, భక్తులు తరలివచ్చారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ విష్ణు సేవానంద గిరి స్వాముల కి స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి సభా ప్రాంగణం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాటాలు, మంగళ వాయిద్యాలు, జై శ్రీరామ్ నినాదాల నడుమ ఊరేగింపు భక్తి పారవశ్యంతో సాగింది.

సభా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం స్వామీజీ, ఇతర ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భరత మాత, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే వందే మాతరగీతం అనంతరం ఈ సమ్మేళనంలో ఆర్.ఎస్.ఎస్ విభాగం సంపర్క ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. హిందూ ధర్మ పరిరక్షణ, సమాజంలో ఐక్యత ఆవశ్యకతను ఆయన వివరించారు.ఈ సందర్భంగా వాహిని జిల్లా కన్వీనర్ కోట తిరుమల మాట్లాడుతూ మహిళలు ధర్మ మార్గంలో పయనిస్తూ భావి తరాలకు సంస్కృతిని అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు పంచడమే కాకుండా సంస్కారం నేర్పా లని స్వామీజీ శ్రీ విష్ణుసేవనందగిరి స్వామిఅన్నారు. భగవద్గీతలోని ప్రతీ ప్రవచనాన్ని ఆచరించిన వ్యక్తులు సమాజంలో పేరు ప్రతిష్టలుసంపాదించుకుంటారన్నారు.రాముడు ధర్మాన్ని ఆచరించాడు కాబట్టే వేలాది ఏళ్లయినా ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నాన్నారు. ప్రతీఒక్కరు తమ పిల్లల పుట్టినరోజు వేడుకలకు వారితో ఒక మొక్క నాటించాలని కోరారు. హిందూ మతం ధర్మాన్ని ఆచరిస్తుంది కాబట్టి ఎంతో పవిత్రమైందన్నారు. వక్తల ప్రసంగాల అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక గీతాలు, భక్తి నృత్యాలు సభికుల్లో ఉత్సాహాన్ని నింపాయి. జనగణమన గీతం

అనంతరం కార్యక్రమం చివరలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం సజావుగా సాగింది. సమ్మేళనానికి హాజరైన భక్తులందరికీ అన్నదానం నిర్వహించి తమ ఉదారతను చాటుకొని ప్రముఖులు,దార్మిక సంస్థల ప్రతినిధులు,హిందూ బంధువులు,పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతంచేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమ్మేళన కమిటీ అధ్యక్షులు తూండ్ల శ్రీనివాస్ పటేల్,సెక్రటరీ రాపోలు కుసుమ కుమారి, కోశాధికారి కంద లోకేనాథం, పైతరీ రాజు,కౌశిక వెంకట రమణ, వోడ్డేపల్లి సురేష్, జాగటి శ్రీకాంత్, మద్ది అన్వేష్,తాటిపెల్లి శివ ప్రసాద్,రామిని శశిధర్,తోడుపునూరి సునీల్,పరకాల మురళి, కట్కూరి శ్రావణ్ ,కట్ల సుధీర్,దుస్సా సాయి, ప్రముఖులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, యవకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రామిక శక్తి అవార్డు గ్రహీతలకు మంత్రి సీతక్క ఘన సన్మానం

- **గాంధీభవన్‌లో అవార్డులు అందుకున్న రామచంద్రయ్య, వేణును శాలువాతో సత్కరించి అభినందనలు**

**గోవిందరావుపేట,మే 4( డి డి 9 వార్త)**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్‌లో శ్రామిక శక్తి అవార్డులు అందుకున్న టీఎస్ఈ ఈయూ, ఐఎన్‌టీయూసీ 327 కార్మిక నాయకులు దండు రామ చంద్రయ్య, మొగిలి వేణులను తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు.

సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క శాలువాలు కప్పి అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు.

గోవిందరావుపేట మండలం నుంచి విద్యుత్ శాఖ కార్మికుల సమస్యల పరిష్కారంలో విశేషంగా కృషి చేస్తున్న టీఎస్ఈఈసీ ఐఎన్‌టీయూసీ 327 నాయకులు రామచంద్రయ్య, వేణు శ్రామిక శక్తి అవార్డులు అందుకోవడం జిల్లాకే గర్వకారణమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణలో వారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# అవార్డు గ్రహీత మొగిలి వేణు రెడ్డికి, రెడ్డి సంక్షేమ సంఘం ఘన సన్మానం

**గోవిందరావుపేట, మే 4( డి డి 9 వార్త)**

ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా టీఎస్ఎస్ఈ ఈయూ, ఐ ఎన్ టి యు సి ములుగు జిల్లా కార్యదర్శి మొగిలి వేణు రెడ్డి శ్రామిక శక్తి అవార్డు అందుకోవడం పట్ల గోవిందరావుపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మొగిలి వేణు రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మొగిలి వేణు రెడ్డి, ఆయన సతీమణి కరుణలను శాలువాతో సత్కరించి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణలో మొగిలి వేణు రెడ్డి చేస్తున్న సేవలు జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కొమురెల్లి భూమి



రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి సంధ్యా రెడ్డి, అంతిరెడ్డి సత్యానారాయణ రెడ్డి, దేవరపల్లి మల్లారెడ్డి, రావుల సంపత్ రెడ్డి, కొమ్మూరు సంజీవరెడ్డి, సామ సమ్మక్క పాల్గొని అభినందనలు తెలిపారు.

## డాక్టర్ తోకల రమేష్‌కు 'ఆనందోబ్రహ్మ' పురస్కారం

- రవీంద్రభారతిలో ఘనంగా ప్రపంచ నవ్వుల దినోత్సవం
- అవార్డును ప్రదానం చేసిన సినీ నటుడు బాబు మోహన్



**అశ్వాపురం, మే 04 డిడి9 వార్త**

నవ్వుల ద్వారా సమాజంలో ఆనందాన్ని పంచుతూ, సామాజిక సేవలో నిరంతరం శ్రమిస్తున్న డాక్టర్ తోకల రమేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ నవ్వుల దినోత్సవం2026ను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా డాక్టర్ తోకల రమేష్ సేవలను గుర్తిస్తూ ఆయనకు ప్రతిష్టాత్మక "ఆనందోబ్రహ్మ పురస్కారం2026" అందజేసి ఘనంగా సత్కరించారు.

ప్రముఖ సినీ నటులు, మాజీ మంత్రి బాబు మోహన్ మరియు తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ రమేష్‌ను సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాబు మోహన్ మాట్లాడుతూ.. నవ్వు మనసుకు మేలైన ఔషధమని, ఒత్తిడితో కూడిన నేటి జీవనశైలిలో హాస్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. డాక్టర్ రమేష్‌వంటి వారు సమాజంలో ఆనందాన్ని పంచుతూ గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.

పెరిగిన బాధ్యత: డాక్టర్ తోకల రమేష్

సత్కారం అనంతరం డాక్టర్ తోకల రమేష్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. భవిష్యత్తులోనూ తన వంతు సామాజిక సేవను కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి సిల్వర్ గ్రూప్ చైర్మన్ ఇమ్మడి రమేష్, ప్రముఖ కవి డాక్టర్ యాకూబ్, మిమిక్రీ కళాకారుడు కళారత్న మల్లం రమేష్, కన్వీనర్ మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు. హాస్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రవీంద్రభారతి ఆడిటోరియం నవ్వుల మయంగా మారింది.



## మొక్కజొన్న దంటుకు నిప్పు పెట్టడంతో పక్కరైతు మొక్కజొన్న పంట దగ్ధం

**బోనకల్,మే 04,(డీడీ9 వార్త):**

మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఓ రైతు మొక్కజొన్న దంటు కాల్చేందుకు నిప్పు పెట్టడంతో గాలి దుమారానికి మంటలు చెలరేగడంతో సమీపంలో పొలంలో కుప్పలుగా పోసీ ఉన్న మొక్కజొన్నకు అగ్నిప్రమాదం సంభవించింది.ఈ దుర్ఘటనలో ఎర్రబోయిన నాగేశ్వరరావుకి చెందిన సుమారు 1.02ఎకరాల్లో సుమారు 50 క్వింటాల మొక్కజొన్న పంట కాలి బూడిదయ్యాయి.ఆరుగాలం కష్టపడి పండించిన పంట తమ కళ్ల ముందే తమ కష్టమంతా బూడిదైపోవడాన్ని చూసిన భార్యభర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి నష్టపోయిన తమని ఆదుకోవాలని బాధిత రైతు నాగేశ్వరరావు కోరారు,ఈ వరుస సంఘటనతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కన రైతులు తమ పంటలు బయటికి తరలించే వరకు చేలకు నిప్పు అంటించకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు.

# భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**మహాదేవపూర్ మే 4 ( డిడి 9వార్త )**




సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలేశ్వరంలో మే 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో భక్తుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, మౌలిక సదుపాయాలపై నోడల్ అధికారితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఘాట్‌ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పుష్కరాల నిర్వహణ కోసం సుమారు 2500 మంది పోలీసు సిబ్బందిని వినియోగించనున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం సుమారు 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్కింగ్ స్థలాలను పరిశీలించారు . వన్‌వే ట్రాఫిక్ సిస్టమ్ అమలు చేయడం ద్వారా రద్దీని తగ్గించే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. భక్తులకు సులభంగా రాకపోకలు జరిగేలా రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాల కల్పన చేపడుతున్నామని, వారి భద్రత దృష్ట్యా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసర సేవలు, వైద్య సదుపాయాలు, లైటింగ్, శానిటేషన్ వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సూర్యనారాయణ, ఎస్బి ఐ నరేష్ గణపతి, సీఐలు వెంకటేశ్వర్లు, నాగార్జున రావు ఎస్సైలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల సామాగ్రి అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- కేదారి గీత

**మహాదేవపూర్ మే 4( డిడి 9 వార్త )**

మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో డిమాలిష్ చేసిన పాత గదులకు చెందిన సామాగ్రిని అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆరెస్ మంథని నియోజక వర్గ ఇంచార్జి గీత సోమవారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో 24 పాఠశాలల్లో శిథిలావస్థకు చేరిన పాత గదులను డిమాలిష్ చేసే ప్రక్రియ జరుగుతున్నదని . ఇందులో భాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 8 గదులను కూడా డిమాలిష్ చేయుచున్నారని,నిబంధనల ప్రకారం డిమాలిష్ అనంతరం ఆయా గదుల్లో వినియోగించిన విలువైన టేకు కలప, ఇనుప సామాగ్రి, ఇతర నిర్మాణ వస్తువులను ప్రభుత్వ ఆధీనంలో భద్రపరిచి, నిబంధనల మేరకు బహిరంగ వేలం ద్వారా విక్రయించాలి. కానీ కొందరు పాఠశాల సిబ్బంది, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం ,కలిసి నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి వేలం నిర్వహించకుండా సదరు సామాగ్రిని అక్రమంగా విక్రయించినట్లు తెలిసినదన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు..

ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకొని, పూర్తి స్థాయి విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై గ్రామ పంచాయతీ పాలక వర్గం పై,శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు . అక్రమంగా విక్రయించిన ప్రభుత్వ సామాగ్రిని తిరిగి



స్వాధీనం చేసుకొని, నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించేలా చూడాలని అన్నారు.

## విద్యుత్ భద్రత మరియు ప్రమాద నివారణలపై అవగాహన కార్యక్రమం..

- పాల్గొన్నగ్రామ సర్పంచ్, విద్యుత్ అధికారులు..

**మే 04 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం మరికల గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ భద్రత మరియు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికాల గ్రామపంచాయతీ సర్పంచ్ కుర్సం కన్నయ్య, ఉపసర్పంచ్ బాలసాని రాములు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామపంచాయతీలోని వివిధ విద్యుత్ సమస్యలను విద్యుత్ ఏడిఈ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ADE) శ్రీ ఉమారావు మాట్లాడుతూ.. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు.

ఇంటి అవసరాల కోసం తప్పనిసరిగా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించాలని, అలాగే మోటార్లు, స్టార్టర్ డబ్బాలు, ఫ్యూజులు వంటి పరికరాలను తప్పనిసరిగా ISI మార్క్ ఉన్నవే వినియోగించాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో బట్టలు ఆరేయడానికి జిఐ వైర్లు ఉపయోగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు లేదా తెగిపోయిన వైర్లు కనిపించిన వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు పోయిన సందర్భంలో స్వయంగా మరమ్మత్తులు చేయడానికి ప్రయత్నించకూడదని చెప్పారు. ఎటువంటి అంతరాయం వచ్చినా ప్రజలు స్వయంగా జోక్యం చేసుకోకుండా సమీప విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో AE హనుమాన్ దాస్, లైన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ అసిస్టెంట్ లైన్మెన్‌లు పాషా, ఫరీద్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.







# భద్రాచలం ITC యూనిట్ వేతన ఒప్పందాల అమలుకు మద్దతుగా..

- **రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.మే 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ భద్రాచలం యూనిట్‌లో 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, 14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) తో జరిపించాలని కోరుతూ నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కార్మికుల న్యాయమైన డిమాండ్లకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే పాయం పేర్కొంటూ, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని సూచిస్తూ, శాంతియుత మార్గంలో పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా టీ.బి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం...

**మే04 డిడి9 వార్త వెంకటాపురం.**

ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా 99 రోజుల కార్యక్రమాల క్రమంలో ఏదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వందరోజుల టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ భాస్కర్, బోధపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కొరస నరసింహారావు పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించడంతోపాటు,41 మందికిస్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ ఓ కోటిరెడ్డి, ఎస్.టి.స వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, రాంబాబు, మోహన్ కృష్ణ, ఏఎన్ఎం, ధనలక్ష్మి, వెంకటరమణ, టీబీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# బయ్యారం గ్రామంలో నూతన బస్సు సర్వీసు ప్రారంభం..

- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభోత్సవం..**

**మణుగూరు. మే 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం గ్రామంలో బయ్యారం, పాతరెడ్డి పాలెం, వెంకట్రావుపేట, చింతల బయ్యారం, జగ్గారం గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సులభంగా ప్రయాణించేందుకు ఈ బస్సు సర్వీసు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకులు, ఏటీఎంల భద్రతపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

- **పస్రాలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో విస్తృత పరిశీలన**

**గోవిందరావుపేట, మే 4(డిడి 9 వార్త)**

సోమవారం పస్రా గ్రామంలో బ్యాంకులు, ఏటీఎంల భద్రతా వ్యవస్థలపై పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకే ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు బ్యాంకులను సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. తనిఖీల సందర్భంగా బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు, వాచ్‌మెన్‌ల అప్రమత్తతను పరిశీలించారు. ఏటీఎంల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అలారం వ్యవస్థల సామర్థ్యాన్ని తనిఖీ చేసి, ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే అంశంపై ఆరా తీశారు. బ్యాంకు, ఏటీఎం సిబ్బందికి పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన బంగారం దుకాణం దోపిడీ ఘటనను ప్రస్తావిస్తూ, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. “మీ సమాచారం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు... ఒక నేరాన్ని అడ్డుకోవచ్చు. మీ సహకారం సురక్షిత సమాజ నిర్మాణానికి మా బలం” అని పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలతో ప్రాంతీయంగా బ్యాంకింగ్ భద్రత మరింత బలోపేతం అవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వెంకటాపూర్ శివారులో ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడిన వెంకటాపూర్ ఎస్ ఐ.

- **అకాల వర్షా లతో రైతులు అప్రమత్తంగా ఉండాలి.**
- **ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలి.**

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ గ్రామంలో వరి ధాన్యం ఆరబోసిన రైతులతో si చల్ల రాజు గారు సోమవారం రోజున పలకరించి మాట్లాడారు. పంట విధానం, ధాన్యం ఎంపిక, రైతుల కష్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా si మాట్లాడుతూ వేసవికాలం ఎండల తీవ్రతతో ఉరుములు మెరుపులు, గాలి దుమారంతో అకాలంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం ఆరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని,ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని పట్టాలు, తార్పలిన్ అందుబాటులో ఉంచుకోవాలని జాగ్రత్తలు సూచించారు. వర్షంలో తడిసి ధాన్యం నాణ్యత తగ్గక ముందే ధాన్యాన్ని సకాలంలో మార్కెట్లకు ఐకెపి కేంద్రాలకు తరలించుకుని ప్రభుత్వం అందించే ధరను పొందాలని కోరారు. ధాన్యం ఆరబోసే క్రమంలో రోడ్లపై అరబోయవద్దని రోడ్లపై అరబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు అన్నారు. నాణ్యమైన పంట దిగుబడి కోసం విత్తన రకాలను పెంచుకోవడం చాలా ముఖ్యమైన పద్ధతిని రైతులకు వివరించారు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో ఆధునిక వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడి పొందాలని రైతు లాభాలుగడించాలనికోరారు.రైతులు నకిలీ విత్తనాల నుండి అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ సీజన్, విత్తన సీజన్ ప్రారంభ దశలో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే దళారులు ఉంటారని దీని నుండి విత్తనాలు ఎవరు కొనకూడదని తెలిపారు. నమ్మకమైన డీలర్లు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రాల నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు పొంది, కంపిణి లేబుల్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడి విత్తనాలతో ప్రమాదం ఉన్నదని అన్నారు. నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వలను కోరారు.